క్లుప్తంగా

నేడు వలంటీర్లకు వందనం కార్యక్రమం

పెదకూరపాడు: బెల్లంకొండ మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో వలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటరెడ్డి శనివారం తెలిపారు.

రైతు భరోసా కేంద్రాల్లో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

రాజుపాలెం: మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు పచ్చిరొట్టి ఎరువులైన పిల్లిపెసర, జీలగలు ఇస్తున్నట్లు ఏఓ వెంకటవీరయ్య శనివారం తెలిపారు. కావాల్సిన రైతులు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, ఫోన్ తీసుకుని వెళ్లితే పచ్చిరొట్టి విత్తనాలు ఇస్తారని తెలిపారు.

ఘనంగా పోలేరమ్మ కొలుపులు

లంకెలకూరపాడు(ముప్పాళ్ళ): మండలంలోని లంకెలకూరపాడు గ్రామంలో పోలేరమ్మతల్లి కొలుపులు ఘనంగా జరుగుతున్నాయి. మూడవరోజు అమ్మవారికి వసంతోత్సవం నిర్వహించారు. సాయంత్రం కుంకుమబండి ఊరేగింపు కార్యక్రమం జరిగింది. కొలుపుల్లో సత్తెనపల్లి మాజీ శాసనసభ్యుడు యర్రంవెంకటేశ్వరరెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న గ్రామస్తులంతా గ్రామానికి చేరి పెద్ద ఎత్తున కొలుపుల కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

పీబీసీ కాల్వ వద్ద తప్పిన ముప్పు

ముప్పాళ్ళ: మండలంలోని లంకెలకూరపాడు వెళ్ళే రహదారి మలుపు వద్ద లారీ లోని సుబాబుల్‌లోడ్‌తో వెళుతున్న మొద్దులు జారి రోడ్డుపై పడ్డాయి. ఈ ఘటనలో ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. లంకెలకూరపాడు గ్రామం నుంచి సుబాబుల్‌లోడ్‌తో వస్తున్న లారీ సత్తెన పల్లి-నరసరావుపేట ప్రధానరహదారి ఎక్కే క్రమంలో కట్టిన తాళ్ళు తెగి అందులోని మొద్దులు జారాయి. గమనించిన స్థానికులు కేకలు వేయడంతో లారీని నిలిపివేశారు. కూలీల సాయంతో మొద్దులు తొలగించి మరలా రాకపోకలు పునరుద్ధరించారు.

కెనడాలో తెలుగు విద్యార్థి అదృశ్యం పై వివరాల సేకరణ

సత్తెనపల్లి: కెనడాలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలుగు విద్యార్థి అదృశ్యమైన విషయం తెలిసిందే. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం పెద్దమక్కెన గ్రామాన్ని గ్రామస్థాయి రెవెన్యూ అధికారులు శనివారం సందర్శించి అదృశ్యమైన నిడమానూరు శ్రీధర్ తల్లిదండ్రులైన సీతారామయ్య, వెంకటరమణ నుంచి వివరాలు సేకరించారు. గత నెల ఏప్రిల్ 6న పెద్దమక్కెన నుంచి కెనడా బయలుదేరి వెళ్లాడని, ఉదయం, సాయంత్రం తమతో మాట్లాడేవాడని తల్లిదండ్రులు చెప్పారు. గత నెల 21న కంపెనీ ఉద్యోగులు ఫోన్ చేసి శ్రీధర్ రెండు రోజుల నుంచి డ్యూటీకి రావడం లేదని చెప్పారని, ఆ తరువాత కూడా శ్రీధర్ సమాచారం లభించలేదన్నారు. తమ బిడ్డ ఆచూకీ కనుగొనాలని రాష్ట్ర జలవ నరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులును కోరగా రాయభారం కూడా పంపారని, అయినప్పటికీ ఎలాంటి సమాచారం రాలేదని చెప్పారు.

పెదకూరపాడు ఎస్‌హెచ్‌ఓగా వెంకట్రావు



పెదకూరపాడు: పెదకూరపాడు ఎస్‌హెచ్‌ఓగా వెంకట్రావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈపూరు పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ బదిలీల్లో భాగంగా పెదకూరపాడు ఎస్‌హెచ్‌గా పదోన్నతిపై వచ్చాడు. ఈసందర్భంగా ఎస్‌హెచ్‌ఓ వెంకట్రావు మాట్లాడుతూ మండల పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు చేపడతామన్నారు.

మద్యం బాటిళ్లు ధ్వంసం



పెదకూరపాడు: బెల్లంకొండ మండలంలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను ఎస్ఈబీ సిబ్బంది, స్థానిక పోలీసులు ధ్వంసం చేశారు. అసిస్టెంట్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్, ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ కొండారెడ్డి, బెల్లంకొండ ఎస్సై అమీర్‌సా తెలిపిన వివరాల మేరకు అక్రమంగా మద్యం తరలిస్తూ 46 కేసుల్లో సీజ్ చేసిన సుమారు రూ. 11.8 లక్షల విలువ చేసే 7,915 మద్యం క్వాటర్ బాటిళ్ల, ఏపి ప్రొహిబిషన్ యాక్ట్‌కు సంబంధించి 24 కేసుల్లో సీజ్ చేయబడిన సుమారు రూ.1,22,560ల విలువ చేసే నాటుసారాను జేసీబీ సహాయంతో ధ్వంసం చేసినట్లు వెల్లడించారు.

వలంటీర్లే నిజమైన ప్రజా సేవకులు

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

క్రోసూరు: వలంటీర్లే నిజమైన ప్రజాసేవకులని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలన్నీ ప్రజలకు అందజేస్తుండడంలో వారికి వారే సాటి అని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణలో శనివారం వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొని ప్రసంగించారు. ఎంపీపీ పి.కోటయ్య అధ్యక్షత వహించారు. గౌరవ అతిథిగా జెడ్పీటీసీ జమీలా గఫూర్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నడిపిస్తున్న సంక్షేమ రథాన్ని నాలుగేళ్లుగా ఆగకుండా ప్రతి ఇంటికీ చేరవేస్తున్న సైనికులు వలంటీర్లని అన్నారు. ఉత్తమ సేవలు అందించిన వలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులు అందజేసి ఘనంగా సత్కరించారు. మండలంలోని గాదెవారిపాలెంకు చెందిన గాదె వెంకట్రావు అనే వలంటీర్‌కు సేవావజ్ర మెడల్, ప్రశంసాపత్రాన్ని దుశ్శాలువాతో సత్కరించారు. అదేవిధంగా ఐదుగురు వలంటీర్లకు సేవారత్న ప్రశంసాపత్రాలు, మెడల్స్ ,మరో 269 మంది వలంటీర్లకు సేవా మిత్ర అవార్డులను అందచేసి సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2.60 లక్షల మంది జగనన్న సైనికులు వలంటీర్ల రూపంలో ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. జగనన్న ఆలోచనను, చేస్తున్న మంచిని ప్రతి ఇంటికీ చేరవేస్తున్న వలంటీర్లు జగనన్నకు మద్దతు పెరిగేలా ప్రయత్నించాలని సూచించారు. పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు వివరించాలన్నారు. తద్వారా ఇంటింటికీ ప్రచారం చేసి వచ్చే ఎన్నికల్లో జగనన్న గెలుపులో కీలకపాత్ర వహించాలన్నారు. అపుడే వలంటీర్ వ్యవస్థ నిలబడుతుందని చెప్పారు. ప్రజలకు మంచి జరిగితే ఓర్వలేని చంద్రబాబు వలంటీర్ వ్యవస్థను రద్దు చేస్తానంటున్నాడని, అదే జరిగితే పేదల పక్షన నిలబడే వారుండరని అన్నారు. గతంలో ఏదైనా పథకం అందాలంటే జన్మభూమి కమిటీలకు లంచాలు ఇవ్వాల్సిన దుస్థితి ఉండేదన్నారు. కానీ సీఎం జగన్ అమల్లోకి తెచ్చిన వలంటీర్ల వ్యవస్థ ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. నాయకులు, ప్రజాప్రతినిదులు కంటే ముఖ్యమంత్రి జగన్ వలంటీర్లనే నమ్ముతున్నారన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మీ పై ఉందన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని మరింత వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ పి.శివరామయ్య, జెడ్పీటీసీ షేక్ జమీలా గఫూర్, మార్కెట్ యార్డు చైర్మన్ ఈదాసాంబిరెడ్డి, వైస్ చైర్మన్ గార్లపాటిదాసు, సయ్యద్ అబ్దుల్ రహీం, పాశంశ్రీనివాసరెడ్డి, అనుమల కోటిరెడ్డి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లేళ్ల వెంకట్రావు, లేళ్ల చిరంజీవి, మర్రి శ్రీనివాసరెడ్డి, తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, వేజండ్లరవి, అత్తోట అప్పారావు, కొతారు వెంకట్రావు, క్రోసూరు సర్పంచ్ మల్లాచందమామ, గాదెవారిపాలెం సర్పంచ్ దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, పెరికపాడు సర్పంచ్ మస్తాన్‌రావు, దొడ్లేరు సర్పంచ్ ముక్కు అంజలి, పట్టీలశ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పురస్కారాలు అందుకున్న వలంటీర్లతో ఎమ్మెల్యే నంబూరుశంకరరావు

నకరికల్లు-శివాపురంతండా రహదారి నిర్మాణానికి కసరత్తు

నకరికల్లు: గ్రామీణప్రాంతాలకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు రహదారుల నిర్మాణం వేగవంతం చేయడంలో రెవెన్యూ శాఖ తనవంతు విస్తృత కృషి చేస్తున్నట్లు తహసీల్దార్ ఎస్.సురేష్ తెలిపారు. నకరికల్లు-శివాపురంతండాల మధ్య 5.6కిలోమీటర్ల రహదారి నిర్మాణంలో అడ్డంకిగా మారిన అటవీశాఖ భూమిని గుర్తించేందుకు రెవెన్యూ, అటవీశాఖ అధికారులు శనివారం నిమగ్నమయ్యారు. శివాపురతండా-నకరికల్లు గ్రామాల మధ్య తారురోడ్డు నిర్మాణానికి మంజూరైనప్పటికీ రెండు గ్రామాల మధ్యలో కొంతమేర అటవీశాఖ భూమి ఉండడంతో రోడ్డు నిర్మాణానికి గతకొన్నేళ్లుగా జాప్యం జరుగుతూ వస్తుంది. ఈ సందర్భంగా రెండు గ్రామాలకు సంబంధించిన మ్యాప్‌ను అధికారుల బృందం పరిశీలించారు. ఈసందర్భంగా తహసీల్దార్ ఎస్.సురేష్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ డి.రమణలు మాట్లాడుతూ నకరికల్లు చెరువు సమీపంలోని కొండమలుపు వద్ద నుంచి రైల్వే వంతెన వరకు సుమారు 0.560 కిలోమీటర్ల ప్రాంతం ఏశాఖ పరిధిలోకి వస్తుందన్న విషయమై సర్వే నిర్వహించినట్లు తెలిపారు. సర్వేలో గుర్తించిన అంశాలను ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటి రేంజ్ ఆఫీసర్ నీలిమాదేవి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పురుషోత్తమరాజు, వీఆర్వో నాగలక్ష్మి, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రహదారి నిర్మాణానికి అటవీశాఖ ప్రాంతాన్ని గుర్తిస్తున్న అటవీ, రెవెన్యూ శాఖ అధికారులు

ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో 141 మందికి వైద్యసేవలు

సత్తెనపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం శనివారం సత్తెనపల్లి మండలం వెన్నాదేవి గ్రామంలో నిర్వహించారు. డాక్టర్ సాయి తేజ రెడ్డి వైద్య పరీక్షలను నిర్వహించారు. 141 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో జనరల్ ఓపి 46 మంది, హైపర్ టెన్షన్ 22 మంది, డయాబెటిస్ 25 మంది, హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిస్ 31 మంది, గర్భిణులు ఎనిమిది మంది, బాలింతలు ముగ్గురు, చిన్నారులు ఆరుగురు ఉన్నారు. అనంతరం దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ నడవలేని వారి గృహాలకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు వైద్య పరీక్షలు చేసి ఆరోగ్య బోధన చేపట్టారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పెండెం మణిరావు, ఎమ్‌ఎల్‌హెచ్‌పీ డీ.తిరుమల వేణి, వెల్ఫేర్ అసిస్టెంట్ కె.కిరణ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ పి.నటరాజ్, ఆశా కార్యకర్తలు నాగజ్యోతి, లక్ష్మీ, రమాదేవి, తదితరులు ఉన్నారు.



వెన్నాదేవిలో వృద్ధురాలికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సాయి తేజారెడ్డి

ప్లాస్టిక్ నిషేధంతో పర్యావరణానికి మేలు

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమణ

నకరికల్లు: ప్లాస్టిక్ నిషేధంతోనే పర్యావరణానికి మేలు జరుగుతుందని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ డి.రమణ అన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో పర్యావరణ హిత జీవనశైలి కార్యక్రమం నకరికల్లులో శనివారం నిర్వహించారు. పర్యావరణాన్ని కాపాడతానని, ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిస్తామని ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ నిషేధంతోనే సాధ్యపడుతుందన్నారు. అటవీప్రాంతంలో చెట్లను నరకడం మాని మొక్కలను నాటి పరిరక్షించాలన్నారు. అటవీ ప్రాంతంలో చెట్లను కాపాడడం ద్వారా వాతావరణంలో సమతుల్యత ఏర్పడి సకాలంలో వర్షాలు పడతాయన్నారు. వన్యప్రాణుల రక్షణలో ప్రతిఒక్కరి భాగస్వామ్యం అవసరని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.సురేష్, డిప్యూటి రేంజ్ ఆఫీసర్ నీలిమాదేవి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పురుషోత్తమరాజు, వీఆర్వో నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అటవీశాఖ, రెవెన్యూశాఖ అధికారులు

సురక్షిత నీటిని సరఫరా చేస్తాం



నీటి శుద్ధీకరణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నకరికల్లు: సురక్షిత మంచినీటిని గ్రామంలో సరఫరా చేస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ శ్రీనివాస్ తెలిపారు. నకరికల్లులోని రక్షిత మంచినీటి పథకం వద్ద నీరు రంగుమారి వస్తోందన్న ఫిర్యాదుల నేపధ్యంలో శనివారం ఆశాఖ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో తాగునీరు రంగుమారకుండా చర్యలు తీసుకుంటామన్నారు. నీటిని శుద్ధిచేసే తొట్లను మరమ్మతు చేసి సురక్షిత నీటిని సరఫరా చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి అరుణప్రియ, ఏఈ రత్నబాబు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అంబటి

సత్తెనపల్లి: పట్టణంలోని 26వ వార్డుకు చెందిన యువ న్యాయవాది బుర్రి బాలయ్య ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు శనివారం బాలయ్య నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఓదార్చారు. అధైర్యపడవద్దని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఆయనతో పాటు వైఎస్ఆర్ సీపీ నాయకులు పక్కాల సూరిబాబు, ఆకుల శివయ్య, అచ్యుత శివప్రసాద్, షేక్ మౌలాలి, శిరిగిరి వెంకట్రావు, తాళ్ళూరి మోహన్‌బాబు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, తదితరులు ఉన్నారు.

క్రీస్తు కృపాలయం మందిర ప్రారంభోత్సవం

సత్తెనపల్లి: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనలో తరించాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆకాంక్షించారు. సత్తెనపల్లి మండల పరిధిలోని కంకణాలపల్లి గ్రామంలో క్రీస్తు కృపాలయం మందిర ప్రారంభోత్సవ వేడుకల్లో శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ అందరి సహాయాన్ని తీసుకుని పట్టుదలగా ఒక్క చక్కటి దేవాలయాన్ని మీరు నిర్మించు కున్నారన్నారు. తనను గౌరవంగా ఆహ్వానించారని ఈ సందర్భంలో ఈ దేవాలయం లో మీ అందరితో కలిసి సంతోషాన్ని పాలు పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మందిర నిర్వాహకులు, సంఘ కాపరి అంబటిని సాదరంగా ఆహ్వానించారు. ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ముందుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తరపున, తన తరపున శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ సలహ మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయభాస్కర రెడ్డి, ధూళ్ళిపాళ్ల దిఆంధ్రా వైఎస్ఆర్ సీపీ స్సీ సెల్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు చిలుకా జయపాల్, వీరాంజనేయులు, మర్రి సుబ్బారెడ్డి, గొడుగుల సుబ్బారావు, పచ్చా శ్రీను, నల్లబోతు ప్రసాదరావు, సర్పంచ్ వన్నూరు, ఎంపీటీసీ నిత్య ప్రియదర్శిని, కంటూ. వెంకట్రామయ్య, మాదంశెట్టి వేద్రాద్రి, సంఘస్తులు ఉన్నారు.



ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న మంత్రి అంబటి రాంబాబు

బాటసారులకు మజ్జిగ పంపిణీ

సత్తెనపల్లి: మండుతున్న వేసవిలో బాటసారులకు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని సత్తెనపల్లి ఆర్డీఓ బీఎల్ఎన్ రాజకుమారి అన్నారు. పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో కొత్త రామకృష్ణ తల్లి పద్మావతి పుట్టిన రోజు సందర్భంగా శనివారం చేపట్టిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆర్డీఓ రాజకుమారి మాట్లాడుతూ మండుతున్న ఎండలకు దాతల సహకారంతో నిత్యం బాటసారులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అందులో తమని కలుపుకుని కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసా గిస్తున్న కొత్త రామకృష్ణ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రాజ కుమారిని సంఘ సభ్యులు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం మాజీ అధ్యక్షుడు కొత్త లక్ష్మయ్య, కొల్లివర కుమార్, కాశీ విశ్వనాథం, రాఘవ, హరి, మాచర్ల సత్యనారాయణ, కాకర్ల రమేష్, స్వామి ప్రసాదు, సురేష్, వెంకట్,సైదేష్, మోహన్ బాండ్ ఉన్నారు.

రైతులకు ఉపయోగపడేలా యార్డు అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

క్రోసూరు: రైతులకు ఉపయోగపడేలా యార్డును అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. శనివారం క్రోసూరు మార్కెట్ యార్డు పాలక వర్గ సర్వసభ్యసాధారణ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడారు. యార్డు చైర్మన్ ఈదాసాంబిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ యార్డులో కోల్డ్ స్టోరేజి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని ,అదేవిధంగా రైతుల ఉత్పత్తులను కొనుగోలు చేసే విధంగా అభివృద్ధి చేస్తానన్నారు. గతంలో ప్రతిపాదనలు చేసిన అమరావతి, క్రోసూరులో రైతుబజార్లు ఏర్పాటు చేయాలని సభ్యులు కోరగా తప్పకుండా కృషి చేస్తానని అన్నారు. ఏడీఏ హనుమంతరావు రైతులకు గ్రూపుల ద్వారా వ్యవసాయ యంత్రపరికరాలు ఇస్తున్నామని, వాటిని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. దీనిపై యార్డు అధ్యక్షుడు ఈదా సాంబిరెడ్డి మాట్లాడుతూ కేవలం ఒక్క గ్రూపు రైతులకే అనుమతిస్తున్నారని , అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ఒక ఆర్బీకేలో ఒక్క గ్రూపుకు మాత్రమే అందించడం జరుగుతుందని త్వరలో వ్యక్తిగతంగా అందించే ప్రతిపాదనలు వస్తున్నాయని ఏడిఏ తెలిపారు. యార్డు కార్యదర్శి శంకరరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సహకారంతో యార్డులో ఇప్పటి వరకు 8.79 కోట్లు అభివృద్ధి పనులు చేస్తామన్నారు. యార్డులో మినరల్‌వాటర్ పర్యవేక్షించే సిబ్బంది అవసరమని కోరారు. సమావేశంలో పాలక వర్గం ప్రతిపాదనలన్ని అంశాలపై తీర్మానం చేయడం జరిగింది. ముందుగా ఎమ్మెల్యే నూతన పాలకవర్గ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో యార్డు వైస్ చైర్మన్ గార్లపాటిదాసు, డైరెక్టర్లు సాతులూరిరాజు, మేకలశ్రీనివాసరావు, బాణావతు రాములు నాయక్, షేక్ ఫాతిమూన్, తమ్మిసెట్టి కృష్ణమూర్తి, షేక్ గాలిబీ్బి, శాఖమూరి రాజ్యలక్ష్మీ, ఏకుల చిన్న కోటమ్మ, పి.వెంకటనరసమ్మ, చిరుమామిళ్ల నరసింహారావు, బొడ్డుపల్లి రాము, కూనల పద్మావతి, ఆకుల కోటేశ్వరరావు, అనుముల కోటిరెడ్డి, పాల్గొన్నారు. జిల్లా మార్కెటింగ్ అధికారి కె.సూర్యప్రకాశ్‌రెడ్డి, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, నూతన పాలకవర్గ సభ్యులు

అ'పూర్వ' సమ్మేళనం

సత్తెనపల్లి: దశాబ్దంన్నర తర్వాత వారంతా ఒకే వేదికపై కలుసుకున్నారు. ఆప్యాయంగా పలకరించుకుంటూ మురిసిపోయారు. సత్తెనపల్లి మండలం ధూళ్ళిపాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం పాఠశాల ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో స్థిరపడిన మిత్రులంతా ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, ఉదయం నుంచి సాయంత్రం వరకు సందడి చేశారు. సహపంక్తి భోజనాలు చేశారు. అప్పటి ప్రధానో పాధ్యాయులు మిరియం, ఉపాధ్యాయులు బాలసుందరరావు, బాలకోటయ్య, విమలా కుమారి, పద్మావతి, ప్రశాంత్‌రాజులను పూలమాలలు, దుశ్శాలువాలు, మెమంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజకీయ రంగంలో రాణిస్తున్న వైఎస్ఆర్ సీపీ ఎస్సి సెల్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు చిలుకా జయపాల్ తన సహచర పూర్వ విద్యార్థులతో కలిసి సందడి చేశారు.



సత్కారం అందుకున్న నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు